# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 16 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## ముంగిళ్ళలో ముగ్గులు



2

**మహేశ్వరం, జనవరి 15 (నినాదం న్యూస్):** శుచిత్వం, ఆచారం, అలంకార ప్రియత్వం, కళా ప్రదర్శనం, ఆరా ధనా విధానానికి సంకేతాలు రంగవ ల్లులు. శు భ్రంగా ఊడ్చి, కళ్ళాపు చల్లి మిగతా2లో



## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో..

# ఆల్‌టైం జోష్..

### దుమ్మురేపుతున్న ఇళ్ల అమ్మకాలు

**హైదరాబాద్, జనవరి 15(నినాదం న్యూస్):** హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలు దుమ్మురేపుతున్నాయి. 2024లో 12 శాతం అధికంగా 36,974 యూనిట్ల ఇళ్లు అమ్ముడుపోయినట్టు నైట్‌ఫ్రాంక్ ఇండియా సంస్థ తెలిపింది. ముఖ్యంగా ప్రీమియం ఇళ్లకు డిమాండ్ నెలకొంది. ఓవరాల్‌గా రియల్ ఎస్టేట్ విషయంలో హైదరాబాద్ జోరు మాములుగా లేదు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మార్కెట్ 2024లో అద్భుతమైన ఫలితాలు సాధించింది. కార్యాలయాలు, ఇళ్ల అమ్మకాలు, లీజింగ్ వ్యవహారాల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. నైట్ ఫ్రాంక్ ఇండియా సంస్థ విడుదల చేసిన నివేదిక వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

**ఆఫీస్ స్పేస్ హైడిమాండ్..**

2024లో హైదరాబాద్‌లో 1.03 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థలాలు అమ్మకాలు లేదా లీజింగ్ చేసాయి. 2023తో పోలిస్తే ఇది 17% ఎక్కువ. హైటెక్ సిటీ ప్రాంతంలో మిగతా2లో

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై కాంగ్రెస్ నేతల

# అబద్ధపు ప్రచారం..

### మండిపడ్డ బీఆర్ఎస్



**హైదరాబాద్, జనవరి 15(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా విష ప్రచారం చేస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై జరిగిన విచారణపై కాంగ్రెస్ నేతలు, కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మిగతా2లో



## టీజీ ఎప్‌సెట్

# తేదీలు ఖరారు..

### మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 15(నినాదం న్యూస్):** తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మిగతా2లో

## ఇద్దరి మెడను కోసేసిన

# చైనా మాంజా..

### హాస్పిటల్‌కు తరలింపు



2

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై కాంగ్రెస్ నేతల అబద్ధపు ప్రచారం..

(మొదటిపేజీ తరువాయి..)
పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌పై ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సుప్రీం సూచన మేరకు వెంటనే కేటీఆర్ లీగల్ టీమ్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకుంది. అక్రమ కేసులను న్యాయబద్ధంగానే ఎదుర్కొంటామని కేటీఆర్ చెప్పారు. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్వాష్ పిటిషన్ వేసే నాటికి ఎఫ్ఐఆర్ దశలోనే ఫార్ములా ఈ కార్ కేసు ఉంది. సుప్రీంలో విచారణకు ముందే ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించారు. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విషయాలను న్యాయస్థానం దృష్టికి కేటీఆర్ లీగల్ టీమ్ తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు సూచన మేరకు కేటీఆర్ లాయర్లు పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. కేటీఆర్‌కు ఎదురుదెబ్బ అంటూ దిక్కుమాలిన వ్యాఖ్యానాలు చేస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసులో తమ అప్పీల్‌ను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెనక్కి తీసుకున్నారు. సోనియా, రాహుల్‌కు కూడా ఎదురుదెబ్బ తగిలినట్టేనా..? చరిత్రను కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు.

**కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు : అడ్వకేట్ మోహిత్ రావు**

కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు అని కేటీఆర్ అడ్వకేట్ మోహిత్ రావు స్పష్టం చేశారు. మా లీగల్ ఒపీనియర్ ప్రకారం కేసు విత్ డ్రా చేసుకున్నాం. ఈ కేసుకు సంబంధించి ఏ కోర్టులోనైనా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నవి ప్రొసీజర్‌లోని ఇరెగ్యులారిటీకి సంబంధించిన అంశాలు. ఫార్ములా ఈ కార్ కేసు విషయమైన సుప్రీంకోర్టులో కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లే ధర్మాసనం విచారణ జరిపింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై ఆర్యమా సుందరం, సిద్ధార్థ దవేలు వాదనలు వినిపించారు. ఈ కేసులో సెక్షన్ 13.1ఏ సీపీ యాక్ట్ వర్తించదని వాదనలు వినిపించాం అని మోహిత్ రావు పేర్కొన్నారు.

**క్వాష్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు : న్యాయవాది సోమ భరత్**

ప్రపంచం మొత్తంలో 9 నగరాల్లోనే ఫార్ములా ఈ రేసు జరుగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును రప్పించి.. కేటీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హైదరాబాద్ ప్రతిష్ట పెంచేందుకే ఫార్ములా ఈ రేసు నిర్వహించారు. రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై బూటకపు కేసు పెట్టారు. కేటీఆర్ ఎప్పుడూ విచారణను వ్యతిరేకించలేదు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని కేటీఆర్ ఎప్పుడూ చెబుతుంటారు. ఫార్ములా కేసులో క్రిమినల్ ఆధారాలు లేవని కోర్టు నమ్మింది. క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు. అబద్దాలు, అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. సోనియా, రాహుల్‌లో నేషనల్ హెరాల్డ్ కేసు అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్న సందర్భం ఉంది. సుప్రీంకోర్టు చెప్పినందుకే కేటీఆర్ క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు. మీడియా అనేది ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి. విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ చెప్పారని న్యాయవాది సోమ భరత్ తెలిపారు.

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు..



(మొదటిపేజీ తరువాయి..)
మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఆల్‌టైం జోష్..

(మొదటిపేజీ తరువాయి..)
ఎక్కువగా డిమాండ్ ఉంది. అలాగే 1.56 కోట్ల చదరపు అడుగుల కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం పూర్తయింది, ఇది 139% వృద్ధికి సూచన.

**ఇళ్ల విక్రయాలలో కూడా ఈ సారి టాప్..**

ఇళ్ల విక్రయాలు కూడా మంచి వృద్ధిని సాధించాయి. గత ఏడాది 36,974 గృహాలు అమ్ముడయ్యాయి, ఇది 2023తో పోలిస్తే 12% ఎక్కువ. సగటు గృహ ధరలు 8% పెరిగాయి. ముఖ్యంగా రూ. కోటి నుంచి రూ. 2 కోట్ల మధ్య ధర ఉన్న ఇళ్లకు చాలా ఎక్కువ డిమాండ్ ఉంది. అమ్ముడైన ఇళ్లలో 45% వాటా ఈ రేంజ్‌లో ఉంది.

**వృద్ధికి కారణాలు**

పలు అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్‌ను తమ కార్యాలయాలకు ఎంపిక చేసుకోవడం వల్ల డిమాండ్ పెరిగింది. అందులో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ప్రముఖమైనవి.



**కొత్త ప్రాజెక్టుల ప్రారంభం**

కొత్త గృహ ప్రాజెక్టుల ప్రారంభం కొద్దిగా తగ్గినప్పటికీ, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు డిమాండ్ అధికంగా ఉంది.

**ప్రధాన గణాంకాలు**

**కార్యాలయ స్థలాల అమ్మకాలు: 1.03 కోట్ల చదరపు అడుగులు**

**నివాస గృహాల విక్రయాలు: 36,974 యూనిట్లు**

**గృహ ధరల పెరుగుదల: 8%**

**రూ. కోటి-రూ. 2 కోట్ల ఇళ్ల వాటా: 45%**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దేశంలోనే అతిపెద్ద కేంద్రంగా ఎదుగుతోంది. ఇళ్లకు, కార్యాలయ భవనాలకు డిమాండ్ ఇప్పటికీ పెరుగుతూ ఉండటంతో రియల్ బిజినెస్ లో జోష్ వచ్చింది.

## ఇద్దరి మెడను కోసేసిన చైనా మాంజా..

### • హాస్పిటల్‌కు తరలింపు

**హైదరాబాద్, జనవరి 15(నినాదం న్యూస్):** ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. చైనా మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. తాజాగా కామారెడ్డిలోని రామారెడ్డిలో బైక్‌పై వెళ్తున్న జావెద్ అనే వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జావెద్ సైలన్ బాబా కాలనీకి చెందిన వాసిగా గుర్తించారు. మరో ఘటనలో హైదరాబాదర్‌లోని నారాయణగూడ పీఎస్ లిమిట్స్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌గా పని చేస్తున్న శివరాజ్ విధులు ముగించుకొని నారాయణగూడ ఫ్లైఓవర్ నుంచి దిగుతుండగా చైనా మాంజా మెడకు చుట్టుకుకోవడంతో కొంత మేర చర్మం చీలిపోయింది. క్షతగాత్రుడిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.




## ముంగిళ్లలో ముగ్గులు

(మొదటిపేజీ తరువాయి..)
ముంగులతో అలంకృతాలయ్యే తెలుగునాట ముంగిళ్ళు తరతరాల వారసత్వ సంస్కృతులకు ప్రతిబింబాలు, ముగ్గు లేదా రంగవల్లి ఇంటి వాకిలి, ఇంటి లోపలా అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయం. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ నగరం యాకుత్ పురా నియోజకవర్గం గౌలిపురా డివిజన్ పరిధిలోని మహిళా నాయకురాలు శ్రీరామ్ స్వరూప, శ్రీరామ్ నవ్య, వేముల సాయి వర్షిని ఆధ్వర్యంలో ప్రతి ఇంటి లోగిళ్లలో ముగ్గులు వేయడం అనాదిగా వస్తున్న సాంప్రదాయాలు. ఇవి ముగ్గు పిండితో వేస్తారు. ఇంటి ముందు పేడ నీటితో కళ్ళాపి జల్లి తడిగా ఉండగానే ఈ పిండితో ముగ్గులు సాధారణంగా స్త్రీలు వేస్తారు. ముగ్గు అనగా తెల్లగా ఉండే ఒక రకమైన పిండి. సాధారణంగా ముగ్గులు పెట్టేది మామూలు పిండితో, తరువాత బట్టీల ద్వారా, నత్తగుల్లలు, ముగ్గు రాళ్ళతో ముగ్గును తయారు చేయడంతో దానిని అధికంగా వాడుతున్నారు. సంక్రాంతికి ముగులను పిండితో వేయడం ప్రాచీన ఆచారం. అయితే ధనుర్మాస యుక్త సంక్రాంతి సంబంధిత పర్వదినాలలో వేసే ముగ్గులు పలువిధ ప్రత్యేకాలు, చుక్కలు పెట్టి, హద్దులు ఏర్పరచి, గీతలను సున్నితంగా కలపడంలో, మెలికలు తిప్పడంలో, కళానై పుణ్యాలు ప్రదర్శితా లవుతాయి. కనుమ నాడు వాకిళ్ళను మూసేసే ముగ్గు కూడా వేసి, లక్ష్మీ దేవిని బయటకు వెళ్ళ నీయకుండా వాకిళ్ళను మూసివేసే ముగ్గులు పెడతారు. నెమళ్ళు, హంసలు, రామ చిలుకలు, గరుత్మంతులు, మత్స్య కూర్మాది అవతారాలు, అందానికి, ప్రయోజకత్వానికి, మెలికలు తిప్పడంలో కళాభిజ్ఞతను తెలియ జేస్తాయి. స్వర్గ ద్వారాలు తెరిచి ఉంచే ముగ్గు. గుమ్మడి పండు ముగ్గు, సూర్య రథాల ముగ్గు, చుక్కల రథాల ముగ్గు ఉత్తరాయణంలో ప్రత్యక్ష దైవమైన సూర్య గమనాన్ని సూచించే ముగ్గులు. ముగ్గులలో గణిత శాస్త్ర సంబంధిత కోణాలు, త్రిభుజాలు, చతుర్భుజాలు, త్రికోణాలు, దీర్ఘ చతురస్రాలు, అష్ట కోణాలు, సమాంతర రేఖలు చోటు చేసుకుంటాయి. రాళ్ల రప్పలూ లేకుండా ముంగిట అలంకబడిన నేల... మేఘాలు లేని గగనతలం... అందలి చుక్కలు, రాత్రి వేళల కానవచ్చే నక్షత్రాలు, చుక్కల చుట్టూ తిరుగుతూ గళ్ళల్లో చుక్కలను పదిల పరిచే ముగ్గులు ఆకాశంలో కనిపించే మార్పులకు సంకేతాలు. ముగ్గు మధ్యలో చుక్క అనాదిగా సూర్య కేంద్రక సిద్ధాంతానికి ఆధార భూతమైన సూర్య స్థానానికి సంకేతం. గీతలు స్థిత శక్తికి, చుక్కలు గతి శక్తికి సంకే తాలని, ముగ్గులు శ్రీచక్ర సమర్పణా సంకేతాలని తత్వవేత్తల భావన, విల్లు ధనుర్రాశికి, ప్రతీక అయినట్లు మేక, ఎద్దు, సింహం, పీత, చేప లాంటివి నవ గ్రహాలకు గుర్తులుగా ముగ్గులు వేస్తారు. భూమికి ఉన్న దక్షిణ దిక్కులో దక్షిణ ధృవం ఉంటుంది. దాని నుండి వచ్చే అయ స్కాంత శక్తులనే... పిశాచాలు, రాక్ష సులు అని ప్రాచీనులు చెప్పేవారు. పాములు కూడా దక్షిణ దిశనే ఎక్కు వగా సంచరిస్తుంటాయి. అవి ఇళ్ల లోకి ప్రవేశించనీయ కుండా వాకిలి ముందు ముగ్గులు వేయడం, అవి బియ్యపు పిండితో వేయడం అత్యంత ప్రాచీన కాలం నుండి ఉంది. ఇంటి ముందున్న పిండి తిని ఇళ్లల్లోకి రాకూడదనే భావన ఇందులో ఇమిడి ఉంది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జనవరి 15 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేది నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచా యతి రాజ్, వ్యవసాయ, డిఆర్డిఓ, పౌర సరఫరాలు, గృహనిర్మాణం, మండల ప్రత్యేకఅధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విధివిధానాలకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లా డుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహ ణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతిరాజ్ శాఖల అధికారులతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయా లన్నారు. ప్రతి గ్రామ పంచా యతీలో 16 నుండి 20వ తేది వరకు క్షేత్రస్థాయి



విచారణ, 21-24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణా ళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని అలాగే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని పేర్కొన్నారు. సర్వే, గ్రామ సభలు నిర్వహణపై ఒక రోజు ముందుగానే టామ్ టామ్ చేపించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి వచ్చిన జాభితా ఆధారంగాలబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుం దని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీక రించాలని సూచించారు. ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ, ఉపాధి హామీ పథక సిబ్బంది ఉంటారని తెలిపారు. అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రదర్శిం చడం, చదివి వినిపించాలని ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభలు నిర్వహించాలని సూచిం చారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూతన రేషన్ కార్డులు జారీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించా లని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, అర్బన్ లో 2 లక్షలతో పాటు 3.5 ఎకరాలు వెట్, 7 ఎకరాలు డ్రై ల్యాండ్ ప్రామాణికంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేషన్ కార్డు ఆధారంగా నిర్మాణానికి స్థలం ఉన్న, ఇండ్లు లేనివారు, పూరి గుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగు లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్లలో ఎటువంటి లోపాలు లేకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఏమైనా పొరపాట్లు ఉంటే గృహనిర్మాణ శాఖ పీడీ కు పంపించాలని వివరించారు. గ్రామ సభలు నిర్వహించాలని గ్రామ సభలు నిర్వహణకు టీములు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హేమాచలుడి వరపూజ

## పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం





**మంగపేట, జనవరి 15 (నినాదం న్యూస్) :** రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలో హేమాచల క్షేత్రం (మల్లూరు గుట్ట ) పై కొలువై ఉన్న శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి వరపూజ (నిశ్చయ తాంబూల స్వీకరణ ) కార్యక్రమం అశేష భక్తజన సందోహం మధ్య మంగళవారం రాత్రి మండలంలోని మల్లూరు గ్రామంలోని రామాలయం సమీపంలోని సంక్రాంతి మండపం వద్ద కన్నుల పండువగా జరిగింది. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం మకర సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, ఆదిలక్ష్మి, చెం చులక్ష్మి అమ్మవార్లకు సోమవారం రాత్రి 8 గంటల నుండి అర్ధరాత్రి 11 గంటల వరకు ప్రవరా పూజా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, తిల తైలాభిషేకం, సహస్రనామార్చనలు నిర్వహించి, స్వామి వారికి మహాభోగ కైంకర్యాదులను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ సమీపంలోని చింతామణి జలపాతం నీటితో అభిషేక కార్యక్రమం నిర్వహించి, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక సేవ (పల్లకి) పై మంగళ వాయిద్యాలతో మల్లూరు గ్రామంలోకి తీసుకు వచ్చారు. భక్తులు దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవ విగ్రహాలను మల్లూరు గ్రామంలోని రామాలయం సమీపంలోని సంక్రాంతి మండపంపై ఉంచి ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్య నారాయణ పర్యవేక్షణలో వరపూజ కార్యక్రమ నిర్వాహక పూజారులు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ప్రధా న అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారా చార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకటనారాయణ శర్మ (బాబీ) తదితరులు రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8.30 గంటల నుండి 12 గంటల మధ్యలో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రమణం, ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామి వారికి, అమ్మవార్లకు పెళ్లిచూపులు నిశ్చయ తాంబూలాలు స్వీకరణ (వరపూజ ) కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వ హించి, స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ సుముహూ రం 2025 మే 12వ తేదిగా నిర్ణయించారు. అనంతరం తెల్లవారు జామున మల్లూరు గ్రామంలోని పలు వీధులలో స్వామి వారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. చెంచు లక్ష్మి అమ్మవారిని తమ ఆడబిడ్డగా భావించి, ఆరాధించేమం డలంలోని చుంచుపల్లి గ్రామంలోని ఆదివాసీ గిరిజనులు ఆనవాయితీగా చెంచులక్ష్మి అమ్మవారితో పాటు ఆదిలక్ష్మి అమ్మవారికి కూడా పసుపు కుంకుమ, చీర, జాకెట్, గాజులు, రాస గుమ్మడి కాయలను సమర్పించి కొబ్బరికా యలు కొట్టారు. మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి వారి నిశ్చితార్థం కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో మల్లూరు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహాధికారి శ్రవణం సత్య నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కార పూడి పవనకుమాచార్యులు. ఈశ్వర్ చంద్ శర్మ, ముక్కా మల వేంకట నారాయణ శర్మ (బాబీ), యూత్ కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య, ఆలయ సిబ్బంది న్యాతాని సీతారాములు, శివరాజు శేషు, గోనె లక్ష్మీనారాయణ, జి.గణేష్, ఎన్.నవీన్, ఇ.నాగార్జున్, జి. మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగ రావు, హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు చిట్యాల పురుషోత్తం, కాంగ్రేస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, నాయకులు అయ్యోరి యాణయ్య, చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రంగారి సురేష్, ముత్తినేని ఆదినారాయణ, మురుకుట్ల నరేందర్, కర్రి నాగేంద్రబాబు, కాటబోయిన నర్సింహారావు, హేమాచలుడి వరపూజా కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏటూరునాగారం సి.ఐ. అనుముల శ్రీనివాస్ పర్యవేక్షణలో మంగపేట ఎస్సై టి.వి.ఆర్.సూరి ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్త్ నిర్వహించారు.

### నిషేధించినా ఆగని చైనా

# మంజా విక్రయాలు

**హైదరాబాద్,జనవరి 15 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. చైనా మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. తాజాగా కామారెడ్డిలోని రామారెడ్డిలో బైక్‌పై వెళ్తున్న జావెద్ అనే వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జావెద్ సైలన్ బాబా కాలనీకి చెందిన వాసిగా గుర్తించారు. మరో ఘటనలో హైదరాబాదర్‌లోని నారాయణగూడ పీఎస్ లిమిట్స్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌గా పని చేస్తున్న శివరాజ్ విధులు ముగించుకొని నారాయణగూడ ఫ్లైఓవర్ నుంచి దిగుతుండగా చైనా మాంజా మెడకు చుట్టుకుకోవడంతో కొంత మేర చర్మం చీలిపోయింది. క్షతగాత్రుడిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్‌పై నుంచి ఒకరి మృతి

**యాదాద్రి భువనగిరి, జనవరి 15 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండగ పూట కొన్ని కుటుంబాల్లో విషాయాలు చోటుచేసుకుంటున్నాయి. గాలిపటాలు ఎగరవేయాలని యువకుల అత్యుత్సాహాలు ప్రమాదాలను కొనితెచ్చును న్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పండుగపూట విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే. మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గాలిపటం ఎగురవేస్తూ నరేందర్ అనే వ్యక్తి బిల్డింగ్ పైనుంచి జారిపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నరేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, గాలిపటాలు ఎగరవేసేటప్పుడు కింది జాగ్రతత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కోతలు విధించొద్దు : హరీశ్‌రావు

సిద్దిపేట,జనవరి 15 (నినాదం న్యూస్) : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వర్చువల్‌గా నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని వీరంతా కూలీ పనికి వెళ్లే నిరుపేదలు అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్ట కరమన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలీ కాదు అని అంటున్నారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలీగా గుర్తింపు ఉంటుందనే నిబంధన కూడా సరైంది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్లని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది. ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద రూ.12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండిరది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది రూ.1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. గుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇచ్చే రూ.12,000 నష్టపోతారు. కావున ఇలాంటి రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులుగా గుర్తించాలని ఆయన సూచించారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలన్నారు.

## కాశీ వెళ్తున్న బస్సులో మంటలు : నిర్మల్‌వాసి సజీవ దహనం

హైదరాబాద్, జనవరి15 (నినాదం న్యూస్) : తెలంగాణవాసుల కాశీయాత్రలో విషాదం చోటుచేసుకున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి కాశీకి వెళ్తున్న ప్రైవేటు బస్సు ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ప్రమాదానికి గురైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సులో మంటలు చెలరేగడంతో ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యారు. మృతుడిని నిర్మల్ జిల్లా పల్సికి చెందిన శీలం దుర్గుత్తిగా గుర్తించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని భైంసా నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీకి పర్యాటకులతో బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో యూపీలోని బృందావనం సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తం విస్తరించడంతో అది పూర్తిగా దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న వ్యక్తి సజీవ దహనమయ్యాడు. కాగా, ప్రమాద సమయంలో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రమాదాన్ని గుర్తించిన బస్సు డ్రైవర్ అప్రమత్తం చేయడంతో వారంతా అందులోనుంచి దిగిపోయారు. అయితే బస్సులో ఉండిపోయిన శీలం దుర్గుత్తి మాత్రం మృతిచెందాడు. దీంతో అతని కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## మహారాష్ట్రలోని పుణె సిటీలో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్

న్యూఢిల్లీ, జనవరి 15 (నినాదం న్యూస్) : భారత 77వ సైనిక దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని పుణె సిటీలో నిర్వహించిన ఆర్మీ పరేడ్‌లో రోబోటిక్ డాగ్స్‌తో చేసిన మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. పుణెలోని బాంబే ఇంజినీరింగ్ గ్రూప్‌కు చెందిన పరేడ్ మైదానంలో ఈ మార్చ్ ఫాస్ట్ జరిగింది. భారత సైన్యానికి చెందిన ప్రత్యేక టీమ్ ఈ మార్చ్‌పాస్ట్ నిర్వహించింది. ఈ టీమ్‌లోని సైనికులు నాలుగు పాదాలతో కూడిన 8 రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేశారు. మార్చ్ ఫాస్ట్‌లో ఈ రోబోలు క్రమశిక్షణతో ముందుకు సాగుతుండగా వాటి వెనుకే సైనికులు నడిచారు. రోబోల నడక శైలి వీక్షకులను ఆకట్టుకుంది. నాలుగు పాదాలతో కూడిన ఈ రోబోలను భారత సైన్యం అత్యాధునిక సాంకేతికతతో తయారు చేయించింది. రక్షణ రంగ పరిశీలకులు వీటిని సాంకేతికతను సంతరించుకున్న కుక్కలు అని అంటున్నారు. ఈ రోబోలను ఢిల్లీకి చెందిన ఏరోఆర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేసింది. అందువల్ల వీటికి 'ఆర్క్‌వీ మ్యూల్' అని పేరుపెట్టారు. ఇప్పటివరకు ఏరోఆర్క్ కంపెనీ నుంచి భారత సైన్యం దాదాపు 100 రోబోలను కొనుగోలు చేసింది. ఈ రోబోలకు పెట్టిన పేరులోని అనే పదానికి సవివర అర్థం 'మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్. ఈ రోబోలను రిమోట్‌తో ఆపరేట్ చేయవచ్చు. స్వయం ప్రతిపత్తితోనూ ఇవి పనిచేయగలవు. పెరీమీటర్లు, సైనిక పహారా, రసాయన సంబంధిత ప్రమాదాలు, బయోలాజికల్ దాడులు, న్యూక్లియర్ పదార్థాల పేలుళ్లు సంభవించినప్పుడు ఆర్క్‌వీ మ్యూల్ రోబోలను మోహరిస్తారు. బాంబులను నిర్వీర్యం చేసేందుకు సైతం వీటిని వినియోగిస్తారు. ఆర్క్‌వీ మ్యూల్ రోబోలో ప్రధానంగా ఐదు భాగాలు ఉన్నాయి. ఈ రోబోలోని కంప్యూట్ బాక్స్ అనే భాగం రోబోకు మెదడులా సాయం చేస్తుంది. ఈ రోబోలో ఒక బ్యాటరీ ఉంటుంది. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే రోబో 20 గంటలపాటు పనిచేస్తుంది. రోబో తల వెనుక భాగంలో సెన్సార్స్ ఉంటాయి. వీటి సాయంతో పరిసరాల్లో ఏమేం ఉన్నాయనేది రోబో చూస్తుంది. కాళ్ల సాయంతో రోబో నడకను సాగిస్తుంది. సెకనుకు 3 మీటర్ల వేగంతో ఇవి నడవగలవు. ఈ రోబో బరువు 51 కేజీలు ఉంటుంది.

## 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్షకు 111 మంది రైతులు మద్దతు

న్యూఢిల్లీ, జనవరి 15 (నినాదం న్యూస్) : పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్.. గత 50 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. హర్యానాలోని ఖనౌరి బోర్డర్ సమీపంలో ఆ 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్ష చేస్తున్నాడు. ఆ రైతుకు తోడుగా ఇప్పుడు మరో 111 మంది పంజాబీ రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. నల్ల దుస్తులు ధరించి ఇవాళ నిరసనకు దిగారు. రైతుల చేపడుతున్న ఆమరణ దీక్షను అడ్డుకునేందుకు హర్యానా బోర్డర్ సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ ఆమరణ దీక్ష నేటితో 51వ రోజుకు చేరుకున్నది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు పంజాబీ రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దల్లేవాల్ ఏమీ తినడం లేదని ఇటీవల రైతులు తెలిపారు. సీనియర్ రైతు దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లుచెప్పారు. అతని కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా ఆమరణ దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ

న్యూఢిల్లీ,జనవరి 15 (నినాదం న్యూస్) : భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తుక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడిరచారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి.

## మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయండి

**- ఆదిలాబాద్ జిల్లాలో మహిళల ఆందోళన**

ఆదిలాబాద్, జనవరి15 (నినాదం న్యూస్) : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి.. ముందు మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న రూ.2500 ఇవ్వాలంటూ మహిళలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ పండుగనూ సంతోషంగా జరుపుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటూ ముగ్గులు వేసి నిరసన తెలిపారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణలక్ష్మి, తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే అన్ని పండుగలను సంతోషంగా జరుపుకునేవాళ్లమని చెప్పారు. మళ్లీ కేసీఆరే రావలని ముక్త కంఠంతో చెప్పారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి15 (నినాదం న్యూస్) : ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. 9 కోట్ల రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ నూతన కార్యాలయాన్ని నిర్మించారు. కొత్త కార్యాలయాన్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల చీఫ్‌లు మొత్తం 400 మంది లీడర్లు పాల్గొన్నారు. కాగా, గత ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24వ నెంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగాయి. అయితే, ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అందుకు అనుగుణంగా అన్ని పార్టీలు సొంత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇక 2008లో దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణానికి కేంద్రం స్థలం కేటాయించింది. దీంతో 2009లో కార్యాలయం నిర్మాణ పనులు మొదలు పెట్టగా.. 15 ఏళ్లుగా ఈ నిర్మాణ పనులు సాగాయి.

## నిజామాబాద్‌లో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు

నిజామాబాద్, జనవరి15 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలవడం స్థానికంగా కలకలం రేపింది. ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వాల్ పోస్టర్లలో ప్రస్తావిస్తూ ఓటర్లు నిలదీశారు. రూపాయికి వైద్యం ఎక్కడ? యువతకు ఉపాధి ఎక్కడ?, నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు ఇల్లు ఎక్కడ? అంటూ నిలదీశారు. ఆర్మూర్ నియోజకర్గంతోపాటు నందిపేట్ మండలంలో సైతం పోస్టర్లు అంటించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

**- ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి... వీడియో వైరల్**

రంగారెడ్డి, జనవరి15 (నినాదం న్యూస్) : చెరువులోకి కారు వేగంగా దూసుకెళ్లిన ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడిన సంఘటన రంగారెడ్డి జిల్లా కేశంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..షాద్‌నగర్‌కి చెందిన మల్లేశ్వర్ రావు అనే వ్యక్తి తన పౌల్ట్రీ ఫారం నుంచి కారులో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టి చెరువులోకి దూసుకెళ్లింది. గమనించిన స్థానికులు మల్లేశ్వర్ రావును సురక్షితంగా బయటకు తీసారు. చెరువులో ఎక్కువ నీళ్లు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## కేరళ విపత్తులపై సర్కార్ కీలక నిర్ణయం

కేరళ, జనవరి 15 (నినాదం న్యూస్) : కేరళలోని వయనాడ్‌లో గతేడాది సంభవించిన ఘోరవిపత్తు ఘటనపై పినరయి విజయన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో గల్లంత్కెన వారిని మృతులుగా ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో విపత్తులో గల్లంత్కెన వారి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని, పరిహారం అందించేందుకు సహాయపడుతుందని అభిప్రాయపడిరది. మిస్ అయిన వ్యక్తుల జాబితాను పరిశీలించేందుకు రెవెన్యూ శాఖ అధికారులతో సహా స్థానిక, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఈ కమిటీ విపత్తులో తప్పిపోయిన వారి జాబితాను తయారు చేసి పరిశీలన కోసం జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీకి సమర్పిస్తుంది. డీడీఎమ్ఏ ఆ జాబితాను పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీకి పంపితే.. అక్కడి నుంచి ఆ జాబితా ప్రభుత్వానికి చేరుతుంది. ఈ జాబితాలో పేర్లు ఉన్నవారిని ప్రభుత్వం మృతులుగా ప్రకటించి.. వారి బంధువులకు పరిహారం అందిస్తుంది. కాగా, గతేడాది జుల్కె 30న వయనాడ్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ ఘటనలో సుమారు 263 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. మరో 35 మంది మిస్సయ్యారు.

# సంస్కర్తలలో అగ్రగణ్యుడు గోవింద రణడే



జస్టిస్ రణడేగా పేరెన్నిక గన్న రావ్ బహదూర్ మహాదేవ గోవింద్ రణడే (1842 జనవరి 18 %-% 1901 జనవరి 16) ఒక భారతీయ విద్యావేత్త, సంఘ సంస్కర్త, న్యాయమూర్తి, రచయిత. కుల వ్యవస్థ, అంటరాని తనాన్ని ఖండిం చిన సంస్కర్తలలో అగ్రగణ్యుడు. వితంతు పునర్వివాహం, స్త్రీల విముక్తి, అణగారిన వర్గాల విముక్తి వంటి సామాజిక సంస్కరణలను సమర్థించిన సంస్కరణ అభిలాషి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు. బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్లో, కేంద్ర ఆర్థిక కమిటీల్లో, బాంబే హైకోర్టులో న్యాయమూర్తిగా పలు పదవులు నిర్వహించారు. మహారాష్ట్రలో సాంఘి కోద్యమానికి మూల పురు షులు. పశ్చిమ భారత దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కారకుడైన రణడేను మహారాష్ట్ర సాంస్కృతిక ప్రవక్తగా అభివర్ణి స్తారు. భారత దేశంలో సంస్కర ణలు అమలు చేయడంలో గోవింద రణడే పాత్ర మరువ లేనిది. రణడే కొల్హాపూర్‌లోని మరాఠీ పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత ఆంగ్ల మాధ్యమ పాఠ శాలకు మార్చారు. తన తండ్రి మంత్రిగా ఉన్న కొల్హాపూర్‌లో తొలి కాలాన్ని గడిపారు. 14 సంవత్స రాల వయస్సులో, బొంబాయిలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాలలో చదువు కోవడానికి వెళ్ళారు. బొంబాయి విశ్వ విద్యాలయంలో మొదటి బ్యాచ్ విద్యార్థులకు చెంది 1862 లో ఆర్ట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్, 1866లో లా పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. పూణేలోని పాలక పీష్వాలకు చెంది న చిత్పవన్ బ్రాహ్మణ సంఘంలో జన్మించిన రణడే సామాజిక సంస్క రణలలో మహారాష్ట్రలో మూఢ, హాని కరమైన ఆచారాలను వ్యతి రేకించారు. కుల వ్యవస్థ మరియు అంటరాని తనాన్ని ఖండించిన సంస్కర్తలలో అగ్రగణ్యులు. స్త్రీల విముక్తి మరియు వితంతు పున ర్వివాహం వంటి సామాజిక సంస్కరణలను సమర్థించారు. బాల్య వివాహాలు, వితంతువుల శిరో ముండనం, వివాహాలు, ఇతర సామాజిక కార్య క్రమాల భారీ ఖర్చులు, విదే శాలకు వెళ్లడానికి కుల ఆంక్షలకు వ్యతిరేకం గా ఆయన తన సామాజిక సంస్కర ణలను ప్రోత్సహించారు. వితంతు పునర్వి వాహం మరియు స్త్రీ విద్య ను గట్టిగా సమర్థించారు. పూనా సార్వ జనిక్ సభ, సామాజిక సదస్సు వంటి భారతదేశ సామా జిక, ఆర్థిక మరియు రాజకీయ పురోగమనాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సంస్థ లలో పాలు పంచు కున్నారు. స్వేచ్ఛను పొందేందుకు, సామాజిక సంస్కరణలను తీసుకు రావడానికి రాజ్యాంగ చట్టపరమైన మార్గా లను ఉపయో గించాలని ఎల్లప్పుడూ సూచిం చారు. భారత ఆర్థిక వ్యవస్థ ఆధునీ కరణలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన గొప్ప చరిత్ర కారుడిగా కూడా పరిగణించ బడ్డారు. భారతీయ ఆర్థికశాస్త్రం, మరాఠా చరిత్రపై పుస్తకాలను కూడా ప్రచురించారు. నూతన ప్రగతిశీల భారతదేశం ఏర్ప డటానికి పాశ్చాత్య విద్యను ఒక ముఖ్యమైన అంశంగా పరిగ ణించారు. సంస్కర్తగా, న్యాయాన్ని ప్రేమించే వారిగా, సమానత్వాన్ని విశ్వసించే వారిగా, తమ రచనల ద్వారా అనేక ఇతర భారతీయ సామాజిక సంస్క ర్తలకు ప్రేరణ కల్పించారు. 1861లో వితంతు వివాహ సంఘం స్థాపకుల్లో ఒకరిగా, 1885లో వామన్ అబాజీ మోదక్ మరియు చరిత్ర కారుడు డా. ఆర్.జి. భండార్కర్‌తో కలిసి మహారాష్ట్రలోని పురాతన బాలికల ఉన్నత పాఠశాలను స్థాపనలో కూడా బాధ్యత వహించారు. బ్రిటిష్ కాలం నాటి భారతీయ న్యాయమూర్తిగా ఉన్నారు. 1871 లో, ముంబై ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్, ముంబై స్మాల్ కాజెస్ కోర్ట్ బాంబే స్మాల్ కేజెస్ కోర్టుకు నాల్గవ న్యాయ మూర్తిగా, 1873లో పూనా ఫస్ట్ క్లాస్ కో-జడ్జిగా, 1884లో 'స్మాల్ కాజాజ్ కోర్టు'కి న్యాయమూర్తిగా, చివరకు 1893లో బాంబే హైకోర్టు న్యాయ మూర్తిగా పనిచేశారు. 1885 నుండి హైకోర్టుతో అను బంధం కలిగిన పూణే యొక్క 4వ ప్రెసిడెన్సీగా నియమించ బడ్డారు. 1887 నుండి ప్రత్యేక న్యాయ మూర్తిగా బాధ్యతలు చేపట్టారు. డెక్కన్ ప్రీక్లాసిషియన్స్ చట్టం కింద ప్రత్యేక న్యాయమూర్తిగా కూడా పని చేశారు. బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు కూడా. 1893లో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియ మితులయ్యారు. 1897లో, రణడే రాయల్ మరియు ప్రావిన్షియల్ ఖర్చుల రికార్డులను ఉంచడం, ఆర్థిక తగ్గింపుల కూడా కమిటీలో పని చేశారు. ఈ సేవ కోసం, కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్‌ను పొందారు. బాంబే విశ్వ విద్యాల యంలో ఆర్ట్స్‌లో డీన్‌గా కూడా ఉండి, విద్యార్థుల అవసరాలను పూర్తిగా అర్థం చేసుకున్నారు. మరాఠీ భాషా పండితుడిగా, ఆంగ్ల భాషలోని ఉపయోగ కరమైన పుస్తకాలు, రచనలను భారతీయ భాషలలోకి అనువదించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. భారతీయ భాషల్లో ముద్రించాల్సిన యూనివర్సిటీ పాఠ్యాంశాలపై కూడా ఆయన నొక్కి చెప్పారు. "ఇండియన్ ఎకనామిక్స్" అనే పదాలను ఉపయోగించిన మొదటి వ్యక్తి రణడే. భారత్ లాంటి పేద దేశానికి రక్షిత వాణిజ్య విధానాన్ని రూపొం దించాలని కోరారు. భారత ఆర్థిక వ్యవస్థ, మరాఠా చరిత్రపై రనడే పుస్తకాలు రాశారు. ఆర్థిక, రాజకీ య సమస్యలకు విడివిడిగా పరిష్కారాలను కోరుకున్నారు. రాజకీయం అనేది రాజ్యాంగ ప్రక్రియ. కావున ప్రజలు తమ కష్టాలను తీర్చాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని పదే పదే చెపుతుండే వారు.

## కోడి రామమూర్తి నాయుడు...

# కలియుగ భీముడు



కోడి రామమూర్తి నాయుడు (1882–1942) శారీరక దారుఢ్యానికి, మల్లయుద్ధ కళలో చిరస్మరణీయమైన భారతీయ యోధుడు. ఆయన "కలియుగ భీముడు," "ఆంధ్ర వీరుడు," "కండల వీరుడు" వంటి బిరుదులతో ప్రసిద్ధి పొందారు. రామమూర్తి నాయుడు 1882లో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో వీరఘట్టం అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుంచే ఆయన శారీరక శిక్షణ, వ్యాయామాల పట్ల ఆసక్తి కలిగి ఉన్నారు. ఆయన తండ్రి కోడి లక్ష్మయ్య నాయుడు, తల్లి పాపమ్మ. కుటుంబం సాధారణ వ్యవసాయ జీవనంతో జీవించేది. కానీ రామమూర్తి తనకున్న ధైర్యం, పట్టుదలతో ప్రత్యేకమైన వ్యక్తిగా ఎదిగారు. రామమూర్తి తన శక్తిని నిరూపించేందుకు రైలు చక్రాలను భుజాలతో ఆపడం, తన గుండెలపై ఒకటిన్నర టన్ను బరువును మోపడం, ఏనుగును తన భుజబలం ఉపయోగించి నిలిపివేయడం లాంటి అనేక ప్రదర్శనలు ఇచ్చారు. రామమూర్తి నాయుడు భారతదేశం మాత్రమే కాకుండా, స్పెయిన్, జపాన్, చైనా, బర్మా వంటి దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి భారతీయ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారు. బ్రిటిష్ రాజు, ఆయన అద్భుత శక్తికి ముగ్ధుడై రామమూర్తిని బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు ఆహ్వానించి ప్రత్యేక గౌరవాన్ని అందించారు. రామమూర్తి నాయుడు కేవలం మల్లయుద్ధం లోనే కాదు, స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రేరణనిచ్చే వ్యక్తిగా ఎదిగారు. తన శక్తి ప్రదర్శనల ద్వారా భారతీయులలో ఆత్మగౌరవాన్ని పెంపొందించారు. మహాత్మా గాంధీ, మదనమోహన మాలవ్య వంటి నాయకుల ఆత్మీయ మిత్రుడిగా పనిచేశారు. రామమూర్తి నాయుడు శాకాహారాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చి, శారీరక దారుఢ్యం కోసం శుద్ధ ఆహారాన్ని ప్రాముఖ్యంగా సూచించారు. ఆయన ఆంజనేయ స్వామిని భక్తిపూర్వకంగా పూజించేవారు. దేశవ్యాప్తంగా వ్యాయామశాలలు ప్రారంభించారు. యువతకు శారీరక శిక్షణ పట్ల ఆసక్తిని కలిగించారు. భారతీయ సంప్రదాయ వ్యాయామ పద్ధతులకు ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. తన ప్రదర్శనల ద్వారా సంపాదించిన మొత్తాన్ని జాతీయోద్యమాలకు, సమాజహితం కోసం వినియోగించారు. రామమూర్తి నాయుడు తన జీవిత చరమాంకంలో అనారోగ్యంతో బాధపడుతూ ఒడిశాలోని కలహండి సంస్థానంలో సంరక్షణ పొందారు. కాలిపై రాచపుండుకి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చి, ఎలాంటి మత్తుమందు తీసుకోకుండా ప్రాణాయామంతో తన బలాన్ని నిరూపించారు. 1942, జనవరి 16న ఆయన ఈ లోకాన్ని విడిచి పోయారు. కోడి రామమూర్తి నాయుడు భారతీయుల గర్వకారణం. ఆయన జీవితం భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచింది. బలానికి, ధైర్యానికి, దేశభక్తికి నిదర్శనమైన రామమూర్తి, "కలియుగ భీముడు"గా యుగయుగాల పాటు స్మరించ బడతారు. నేటి యువత, రామమూర్తి జీవన మార్గాన్ని అనుసరించి, తమ శారీరక దారుఢ్యాన్ని పెంచుకుంటూ సమాజహితం కోసం కృషి చేయాలని ఆకాంక్ష.

# సంఘ సంస్కర్త త్రిపురనేని

'కవిరాజు'గా ప్రసిద్ధి చెందిన 'త్రిపుర నేని రామ స్వామి (జనవరి 15, 1887 – జనవరి 16, 1943) న్యాయవాది, ప్రముఖ హేతువాద రచయిత, మనసా, వాచా, కర్మణా సంఘ సంస్కర్త. ప్రసిద్ధ కవి రాజుగా పిలువబడే ఆయన హేతువాదం, మానవతా వాదం తెలుగు కవిత్వం, సాహిత్యాల్లో లోకి మొదటి సారిగా ప్రవేశపెట్టిన కవిగా భావిస్తారు. త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15 న కృష్ణా జిల్లా, అంగ లూరు గ్రామంలో ఒక రైతు కుటుం బంలో జన్మించారు. నాటికే భారత దేశంలో ప్రచారంలో ఉన్న సామాజిక – మత సంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు. రాజా రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, గోవింద రనడే, దయానంద సరస్వతి మొదలైన వారి ఆదర్శాలను ప్రజల లోనికి తీసుకు రావడానికి ఉద్యమించిన వారిలో రామస్వామి ఒకరు. రామస్వామి రైతు కుటుంబములో పుట్టినా చిన్నప్పటినుడి సాహితీ జిజ్ఞాసతో పెరిగారు. 23వ యేట మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడైనా రు. అదే సంవత్సరము ఆయన పల్నాటి యుద్ధము ఆధారముగా "కారెంపూడి కదనం", మహాభారత యుద్ధము ఆధారముగా "కురుక్షేత్ర సంగ్రామం" రెండు నాటికలు రచిం చారు. 1911లో ఇంటర్మీడియట్ చదవడానికి బందరు లోని నోబుల్ కాలేజీలో చేరాక, అక్కడ అవధా నము చేసి తన సాహితీ నైపుణ్య మును, అద్భుతమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించారు. 1898లో పున్నమ్మను పెళ్ళి చేసు కున్నారు. 1910లో వారికి కలిగిన కుమారుడే ప్రఖ్యాత రచయిత, త్రిపురనేని గోపీచంద్. 1914లో న్యాయ శాస్త్రం చదివేందుకు డబ్లిన్ వెళ్ళి, ఆంగ్ల సాహిత్యము, ఆధునిక ఐరోపా సంస్కృతి కూడా చదివారు. డబ్లిన్ లో చదువుతున్న రోజుల్లోనే అనీ బీసెంట్ ప్రారంభించిన హోం రూల్ ఉద్యమంకు మద్దతు ఇవ్వ వలసినదిగా భారతీయులకు విజ్ఞాపన చేస్తూ కృష్ణా పత్రికలో అనేక రచనలు చేశారు. రామ స్వామి స్వాంతంత్ర్యోద్యము రోజు లలో ప్రజలకు స్ఫూర్తినిచ్చి ఉత్తేజ పరచే అనేక దేశభక్తి గీతాలు రచిం చారు. 1917లో భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత కొన్ని సంవత్సరాలు మచిలీ పట్నంలో న్యాయవాద వృత్తి నిర్వహించారు. కానీ ఆయన ముఖ్య వ్యాసంగము సంఘ సంస్కరణే. స్మృతులు, పురాణాలు, వ్యవస్థీకృత మతము వలన వ్యాపించిన కుల వ్యవస్థ మీద, సామాజిక అన్యాయాల మీద ఆయన పూర్తి స్థాయి ఉద్యమము ప్రారంభించారు. 1922లో గుంటూ రు జిల్లా, తెనాలిలో స్థిరపడ్డారు.

1925లో తెనాలి పురపాలక సంఘ ఛైర్మనుగా ఎన్నికయ్యారు. తెనాలి మున్సిపాలిటీ ఛైర్మెన్ గా ఉన్న పుడు, గంగానమ్మ కొలుపులలో నిర్వహించే జంతు బలిని నిషేధిం చారు. ఫలితంగా ఆయనను ఛైర్మను పదవి నుండి తీర్మానం ద్వారా తొలగించగా, వెంటనే జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఎన్నికై, తిరిగి ఛైర్మను అయ్యారు. జంతు బలులు మాత్రం సాగలేదు. 1938 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. సూతాశ్రమం అనిపేరు పెట్టుకున్న ఆయన ఇల్లు రాజకీయ, సాహిత్య చర్చలతో కళకళలాడుతూ ఉండేది. సంస్కృత భాషలో ఉన్న పెళ్ళి మంత్రాలను తెలుగులోకి అనువ దించి, అచ్చులో సరళమైన వివాహ విధి అను పద్ధతిని తయారు చేసా రు. ఆయన స్వయంగా అనేక పెళ్ళిళ్లకు పౌరోహిత్యము వహించి జరిపించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1943 జనవరి 16 న త్రిపురనేని రామ స్వామి మరణించారు. 1987 వ సంవత్సరంలో భారతదేశ ప్రభుత్వము వారు ఆయన స్మారక చిహ్నముగా ఆయన పేరు మీద తపాలా బిళ్ళను జారీ చేయడం జరిగింది. ప్రజలను మేలుకొలిపే హేతువాద భావాలను వ్యక్తపరచడానికి సాహితీ రచనలను సాధనంగా త్రిపురనేని ఎంచుకున్నారు. రామ స్వామి తన ఆలోచనలను సాహి త్యం ద్వారా వ్యక్త పరచడమే కాక ఆచరణలో పెట్టడానికి కూడా ప్రయత్నించారు.

"వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడొ తెల్పుడీ పూసి పోదుము మెడను వైతుము పూల దండలు భక్తితో"... గేయం త్రిపురనేని రచనే... ఒకరుడు 'వేదమే' భగవ దుక్తమటంచు నుపన్యసించు నిం కొకరుడు 'బైబిలే' భగవదుక్త మటంచును వక్కణించు, వేరొంకరుడు మా ' ఖొరాన్ ' భగవదుక్త మటంచును వాదులాడు, నీ తికమక లేల పెట్టెదవు? తెల్పగరాదె నిజంబు నీశ్వరా...

మా మతం గొప్పదంటే కాదు మా మతం గొప్పదని వాదులాడే మతోన్మాదులను ఈసడిస్తూ రాశారు. సూత పురాణము, శంబుక వధ, సూతాశ్రమ గీతాలు, ధూర్త మానవ శతకము, ఖూనీ, భగవద్గీత, రాణా ప్రతాప్, కొండవీటి పతనము, కుప్పు స్వామి శతకం, గోపాల రాయ శతకం, పల్నాటి పౌరుషం, వివాహ విధి తదితరాలు త్రిపుర నేని ముఖ్య రచనలు. ఆయన సాహిత్య కృషిని గుర్తించి, ఆంధ్ర మహాసభ ఆయనకు కవి రాజు అనే బిరుదునిచ్చి గౌరవిం చింది. 1940లో గుడివాడ ప్రజా నీకము గజారోహణ సన్మానము చేసారు.

# ఆపత్కాలంలో ఆపద్ధర్మ ప్రధాని నందా

గుల్జారీలాల్ నందా పేరు ఈ తరం వారికి చాలా మంది తెలియక పోవచ్చు. అయన భారత దేశానికి రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా బాధ్యతలను చేపట్టారు. పదవిలో ఉన్న ప్రధాని ఆకస్మికంగా మరణిస్తే, లోకసభ సభ్యులు మరో నేతను ఎన్నుకుని ఆ పదవిలో సదరు నేత చేరే వరకు తాత్కాలికంగా ప్రధాని పదవిని రాజ్యాంగం ప్రకారం నిర్వహించే పదాధికారిని ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అంటారు. అలా నందా మొదటి సారి 1964 లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మరణం తరువాత13 రోజులు (27 మే 1964 – 9 జూన్ 1964)టీ రెండవసారి 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం తరువాత (11 జనవరి 1966 %–% 24 జనవరి 1966) 13 రోజులు ఈ పదవిని చేపట్టారు. గుర్జారీలాల్ నందా (జూలై 4, 1898 – జనవరి 15, 1998) నిబద్ధత కలిగిన జాతీయ రాజకీయ నాయకుడు, ఆర్థికవేత్త. కార్మిక సమస్యలపై ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తి. రెండు పర్యాయములు భారతదేశ తాత్కాలిక ప్రధాన మంత్రిగా నెల రోజుల లోపే పదవిలో ఉన్నారు. రెండు సందర్భాలలోనూ లోకసభలో మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, లోకసభ నాయకుడిని అంటే ప్రధాన మంత్రిగా కొత్త నేత ఎన్నిన్నుకునే వరకు ఈ రెండు సందర్భాలలో దేశ మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ చేత ప్రమాణ స్వీకారం చేయించ బడి, పరిపాలన బాధ్యతలు చేపట్టారు.

1997లో అతనికి భారత రత్న పురస్కారం స్వీకరించారు. గుల్జారీలాల్ నందా 1898 జూలై 4న బ్రిటిష్ ఇండియాలో అవిభాజ్య పంజాబ్ ప్రాంతములోని సియాల్‌కోట్ (ప్రస్తుతము పంజాబ్ (పాకిస్తాన్)లో ఉన్నది) పంజాబీ హిందూ కుటుంబంలో జన్మించారు. లాహోర్, అమృతసర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేసారు. ఆయన1920–1921 వరకు ఈయన అలహాబాద్ విశ్వవిద్యాలయములో కార్మిక సమస్యలపై పరిశోధన చేశారు. 1921 లో బొంబాయిలోని నేషనల్ కాలేజీలో ఆచార్య పదవిని పొందారు. అదే సంవత్సరము బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమములో పాల్గొన్నారు. 1922లో అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ కార్మిక సంఘము కార్యదర్శిగా చేరి 1946 వరకు అందులోనే కొనసాగారు. 1932లో సత్యాగ్రహము చేసి జైలు కెళ్లారు. మరలా 1942 నుండి 1944 వరకు జైలులో గడిపారు. రిజిస్ట్రరు కాబడిన "అలహాబాదు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్" విడుదలచేసిన 42 సభ్యుల జాబితాలో "గర్వపడ వలసిన పూర్వ విద్యార్థి" గా గౌరవింప బడ్డారు. 1937లో బ్రిటిష్ ప్రభుత్వంలో బొంబాయి శాసనసభకు ఎన్నికైనారు. తరువాత 1937 నుండి 1939 వరకు బొంబాయి ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రటరీ గా (కార్మిక, ఎక్సైజ్ శాఖలు) సేవలనందించారు. 1946 నుండి 1950 వరకు బొంబాయి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు అతను రాష్ట్ర శాసనసభలో కార్మిక వివాదాల బిల్లును ప్రవేశపెట్టడంలో విజయవంతంగా నాయకత్వం వహించారు. కస్తూర్బా మెమోరియల్ ట్రస్టు లో ఒక ట్రస్టీగా తన సేవలను అందించారు. హిందూస్థాన్ మజదూర్ సేవక్ సంఘ్ కు సెక్రటరీగా, బొంబాయి హౌసింగ్ బోర్డు కు చైర్మన్ గా పని చేశారు. జాతీయ ప్లానింగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" ను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించి, తరువాత ఆ సంస్థకు అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 1947లో నందా జెనీవా, స్విడ్జర్లాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభలకు ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సమావేశంలో "ఫ్రీడం ఆఫ్ అసోసియేషన్ కమిటీ"లో పనిచేస్తూ, స్వీడన్, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, బెల్జియం, యు.కె దేశాలను సందర్శించి ఆ దేశాలలో గల కార్మికులు, వారి గృహ పరిస్థితులను అధ్యయనం చేసారు. మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951



సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసాయం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు. 1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955 లో సింగపూర్ లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు. నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా బాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు. నందా 1962 ఎన్నికలలో లోక్‌సభకు గుజరాత్ లోని శంబర్ కాంత నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. సామ్యవాద నిర్మాణం కోసం కాంగ్రెస్ ఫోరం ప్రారంభించారు. 1962 – 1963 కాలంలో కార్మిక, ఉపాధి శాఖలకు కేంద్రమంత్రిగాను, 1963 – 1966 కాలంలో హోం మంత్రిగానూ పదవులను చేపట్టారు. 1967,1971 లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని కైతల్ నియోజవవర్గం నుండి ఎన్నికైనారు. 1970– 1971 కాలంలో రైల్వే శాఖకు కేంద్రమంత్రిగా సేవలనందించారు. గుల్జారీలాల్ నందా రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో చైనాతో, పాకిస్తాన్‌తో యుద్ధం జరిగిన కీలకమైన సమయంలో సమయోచితంగా పదవి నిర్వహించారు. నందా 1998 జనవరి 15న తన 99వ యేట మరణించారు.

# కథా రచయితలకు మార్గదర్శకాలు చాసో కథలు

తెలుగు కథకు దిశానిర్దేశం చేసిన కొద్ది మంది ప్రముఖులలో చాసో ఒకరు. తెలుగు సాహిత్యంలో 'కథకులకి కథకుడు' అని పేరు ఆయన పేరెన్నిక గన్నారు. చాసో పూర్తి పేరు చాగంటి సోమయాజులు. "ఏలూరెళ్ళాలి ' "వాయులీనం" "కుంకుడాకు" "కుక్కుటేశ్వరము" చాసో పేరు చెప్పగానే మొదటగా గుర్తొచ్చే కథలు. ఈ నాలుగు కథలు ప్రధానంగా పేర్కొన్న బడినా, 1943–79 మధ్య కాలంలో చాసో రాసిన కథల నుంచి ఎంపిక చేసిన నలభై కథలతో విశాలాంధ్ర సంకలనం 'చాసో కథలు పేరున వెలువరించింది. మళ్ళీ మళ్ళీ చదువుకునే కథలు ఇవి. కొత్తగా కథలు రాయాలనుకునే వారికి చాసో కథలు మార్గదర్శకాలు. ఒక కథకు మరో కథకు ఏ మాత్రం పోలిక పరంగా సంబంధం లేక పోవడమనే అంశం ఆయనను గొప్ప కథకుడిని చేసింది. చాగంటి సోమయాజులు ( 1915, జనవరి 15 – 1994 జనవరి 1) ప్రముఖ తెలుగు రచయిత. ఆయన మొట్ట మొదటి రచన "చిన్నాజీ" 1942లో భారతి పత్రికలో ప్రచురితమైంది. ఆ తరువాత ఎన్నో కథలు, కవితలు రాశారు. ఆయన రాసిన కథల్లో పీడిత ప్రజల బాధలు, సమస్యలు, సమ కాలీన వ్యవస్థ ఆయన రచనలో ప్రధానంగా ఉన్నాయి. ఆయన రాసిన చాలా కథలు హిందీ, రష్యన్, కన్నడ, మరాఠి, మలయాళం, ఉర్దూ భాషలలోకి అనువదించ బడ్డాయి. 1968లో చాసో కథలుగా పుస్తక రూపంలో చాసో కథా సంకలనం వెలువడింది. 1915 జనవరి 15 న శ్రీకాకుళంలో జన్మించిన చాగంటి సోమయాజులు తల్లితండ్రులు కానుకొలను లక్ష్మీనారాయణ శర్మ, తులసమ్మ. తర్వాత పెదతల్లి తులసమ్మకు దత్త పుత్రునిగా విజయ నగరం వెళ్ళారు. చాసో అయిదో ఫారం వరకు శ్రీకాకుళంలో చదివారు. విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేసి మహారాజా కళాశాల విజయ నగరంలో పై చదువులు చదివారు. కళాశాల విద్యార్థిగానే ఆయన కవితా రచనకు శ్రీకారం చుట్టారు. తోరుదత్, సరోజినీ నాయుడుల కవిత్వం, లియో టాల్‌స్టాయ్, మాక్సిం గోర్కీల కళాత్మక వ్యక్తీకరణ, ప్రగతిశీల మార్క్సిస్టు దృక్పథం చాసోను ప్రభావితం చేశాయి. సృజనాత్మక ప్రక్రియలైన కథ, కవిత్వం, రెండింటినీ దాదాపు ఒకే సమయంలో ప్రాస్తూ వచ్చినా, తర్వాతి కాలంలో ఆయన కథా రచనకే ప్రాధాన్య మిచ్చారు. అచ్చయిన చాసో తొలి కవిత 'ధర్మక్షేత్రము' (భారతి : 1941 జూన్), కాగా తొలి కథ చిన్నాజీ (భారతి: 1942). చాసో కథల రెండో కూర్పు విశాలాంధ్ర ప్రచురణాలయం 1983లో ముద్రించింది. ఇందులో మొత్తం 40 కథలున్నాయి. అభ్యుదయ రచయితల సంఘం స్థాపించిన వారిలో చాసో ఒకరు. ఆయన నిత్యజీవితంలో చాలా ఆదర్శాల కోసం పనిచేసారు. అభ్యుదయ సాహిత్యోద్యమ వేదిక, అభ్యుదయ రచయితల సంఘం మొదటి మహాసభలు తెనాలిలో 1943లో జరిపారు. కన్నుమూసే వరకూ ఆయన 'అరసం'లోనే ఉంటూ కార్యకర్తగా నాయకునిగా తెలుగునాట అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి విశేష సేవలందించారు. చాసో 1994 జనవరి 1 న మరణించారు. మరణానంతరం తన భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి పరిశోధనల నిమిత్తం ఇమ్మని కోరటం ఆయన అభ్యుదయ జీవన దృక్పథానికి నిదర్శనం. చాసో కథల్లో ఉన్న మనుషులకి అంటే ప్రధాన పాత్రలకి ఆవేశాలుండవవుటే కామం, ప్రేమ, ఈర్ష్య, క్రోధం, ఇలాంటి ఉద్రేకాలుండవు. వాళ్ళు ఏ కోరికకీ లొంగిపోరు ఒక్క బతకాలనే కోరిక తప్ప. మనిషి సుఖంగా బతకాలంటే ఏం చెయ్యాలో చాసో పాత్రలు అన్యాపదేశంగా వివరిస్తాయి. సుఖం దానంతట అది రాదు. సుఖం నువ్వు చేసుకునేది. అది అదృష్టం వల్లో, మరో సదుపాయం వల్లో వచ్చే వొస్తువు కాదు. ఆలోచనల వల్ల, లౌక్యం వల్ల, చాకచక్యం వల్ల మాత్రమే సౌఖ్యం




సాధ్యం. నీతి, స్నేహం, న్యాయం, ధర్మం ఇవి నిజాలు కావు. కాని ఇవి ఉన్నాయని తెలివితక్కువ వాళ్ళు నమ్ముతారు. అవి నిజంగా ఉన్నాయని నువ్వు నమ్మేవో నువ్వూ లోకంలో నానా కష్టాలూ పడే వాళ్ళల్లో చేరిపోతావు. ఇలా చాసో కథలలో పాత్రల ద్వారా చెపుతారు. తెలుగు కథా విమర్శకులలో చాసోని మెచ్చుకున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. వేళ్ళ మీద లెక్కపెట్ట దగిన పదిమంది తెలుగు కథానికా రచయితలలో చాసో పేరుంటుందని రోణంకి అప్పలస్వామి కితాబిచ్చారు. తెలుగు మరిచి పోయినప్పుడే చాగంటి సోమయాజులుని మరిచి పోవడమని ఆరుద్ర పేర్కొన్నారు.

### నేడు నార్నూర్ షరీఫ్ దర్గాలో
# సందల్-ఉర్స్ ఉత్సవాలు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, నినాదం:** అదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండల కేంద్రంలోని హజ్రత్ షాహదుల్లా హుస్సేనీ దర్గా షరీఫ్ లో గురువారం సాయంత్రం సందల్ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా షరీఫ్ కమిటీ అధ్యక్షులు ఇంతియాజ్ ఖాన్ తెలిపారు. 1990 నుంచి ఏటా నిర్వహించే ఈ సందల్-ఉర్సు కార్యక్రమంలో మహారాష్ట్ర,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ,మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రజలతో సహా తెలంగాణలోని హైదరాబాద్,కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటార న్నారు. సందల్ ఉత్సవ ర్యాలీ మగరిబ్ అనంతరం మండల కేంద్రంలోని ఇంతియాజ్ ఖాన్ సాబ్ ఇంటి నుండి గుర్రంపై ప్రారంభమై వీధుల గుండా దర్గా షరీఫ్ కు చేరుతుందన్నారు. హజ్రత్ షాదుల్లా హుస్సేనీ మజ్ హర్ పై చాదర్ హజ్రత్ సయ్యద్ మొయినుద్దీన్ బాబా చేతుల మీదుగా సమర్పించిన అనంతరం సామూహిక ప్రార్ధనలు చేస్తామన్నారు.రాత్రిపూట మహారాష్ట్రకు చెందిన కళాకారులతో ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షులు ఇంతియాజ్ ఖాన్ కోరారు.

## ఏసీబీకి పట్టుబడ్డ అవినీతి తిమింగలం



**మల్లాపూర్ / మెట్ పల్లి, జనవరి 15 (నినాదం న్యూస్):** మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి సబ్ రిజిస్ట్రార్ ఆసిఫొద్దీన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలం ను మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణు గా తెలి సింది. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫొద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెం డర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఫలించిన పోలీసుల చర్యలు
### సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు



**మంగపేట, జనవరి 15 ( నినాదం న్యూస్) :** మంగళవారం రాత్రి మండలంలోని మల్లూరులో జరిగిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహస్వామి నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏటూరునాగారం సి.ఐ. అనుముల శ్రీనివాస్,మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి పర్యవేక్షణలో మంగపేట సెకండ్ ఎస్ఐ ఎం.సురేష్, ప్రోహిబిషన్ ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు తీసుకున్న చర్యలు ఫలించాయి. దీంతో స్వామి వారి వర పూజ కార్యక్రమంలో ఎలాంటి అల్లరు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. వర పూజ కార్యక్రమం జరిగే ప్రదేశం వద్దకు వాహనాలు రాకుండా వాహనాల దారి మళ్ళింపు, ఘర్షణలు జరగకుండా బందోబస్తు నిర్వహించడం, ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవడంపై వరపూజకు వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎడ్ల బండి రథం నడిపిన వరంగల్ సీపీ

**భీమదేవరపల్లి జనవరి 15 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ కుటుంబ సభ్యులతో కలిసి రంగుల రత్నాలు ఎక్కి చక్కర్లు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. ఎడ్ల బండి రథం నడుపుతూ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. జాతరకు వచ్చిన భక్తులతో మాట్లాడి, క్యూలైన్ల వద్ద బందోబస్తును పరిశీలించారు. ఇందులో ఖాజీపేట్ ఏసిపి తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్, మడికొండ సిఐ కిషన్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# బహుజన ఉద్యమకారుడు అస్తమయం



**భీమదేవరపల్లి జనవరి 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా బీమదేవరపల్లి మండలం ధర్మారంలో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు తొలితరం దళిత ఉద్యమకారుడు చెప్యాలా ప్రభాకర్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, సీనియర్ అంబేద్కర్ వాది, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఎస్పీ మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలిసిన పలువురు నాయకులు హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాడుగుల సంపత్, కండి సంజీవ్, సుధాకర్, మాట్ల వెంకటస్వామి కొమ్ముల రవీందర్ ఉన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చెప్యాల ప్రభాకర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయన అంత్యక్రియల్లో డప్పు వాయించారు.

## భగవత్ వ్యాఖ్యలు
## తప్పుబట్టిన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపనను స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ఇవాళ ఢిల్లీలో ఇందిరా గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయన్నారు. మరో దేశం అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని ఆరోపించారు. ఆ కేసులో భగవత్‌ను విచారించేవారన్నారు. శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కి మంగళవారం ఇండోర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ దేవి అహల్య అవార్డును భగవత్ అందజేశారు. ఆ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ.. అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ట దినోత్సవాన్ని.. నిజమైన స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. భారత దేశం పలు శతాబ్ధాల పాటు శత్రు దాడులతో సతమతం అయ్యిందన్నారు. బ్రిటీష్ పాలకుల నుంచి 1947, ఆగస్టు 15వ తేదీన భాతర్‌కు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని భగవత్ తెలిపారు. ఆ తర్వాత రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. కానీ ఆ రాజ్యాంగం ఆ నాటి స్పూర్తికి తగినట్లు లేదన్నారు. అయితే భగవత్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ విమర్శించారు. భారత స్వాతంత్రోద్యమం గురించి ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మాట్లాడుతున్నారు. కానీ ఆయన ఇండోర్‌లో మాట్లాడిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తుందన్నారు. రాజ్యాంగం చెల్లదు అన్నట్లు ఆయన మాట్లాడుతున్నారని విమర్శించారు. పబ్లిక్‌గా.. ధ్కైర్యంగా ఆయన మాట్లాడుతున్నారని, మరో దేశంలో అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని రాహుల్ పేర్కొన్నారు. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం రాలేదనడం ప్రతి భారతీయుడికి అవమానమే అన్నారు.

## హామీలు మరచిన ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
### నియోజకవర్గంలో విమర్శల జోరు

**నిజామాబాద్:** ఆర్మూర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తన నియోజకవర్గం ప్రజల నుంచి తీవ్ర వ్యతికత ఎదురవుతోంది. ఇందులోభాగంగా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరచి పోయారని ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్మూర్‌కి రావద్దంటూ రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా ఆర్మూర్, నందిపేట మండల కేంద్రాల్లో పోస్టర్లు అంటించి నిరసన తెలియజేస్తున్నారు. తెలంగాణ రైతులకు కేంద్రం సంక్రాంతి కానుక.. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఇక కొందరు స్థానికులు స్పందిస్తూ ఎన్నికల సమయంలో రాకేష్ రెడ్డి రూపాయి వైద్యం, గ్రామానికి 10 ఇళ్ల, యువతకి ఉపాధి అంటూ హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి రాగానే హామీలు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. అలాగే ఏదైనా అవసరం ఉంటే హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి రావద్ద ని చెబుతున్నారని పేదలంటే అంత చులకన భావం ఎందుకంటూ ప్రశిస్తున్నారు.


## నాచారం సురానా వైర్స్ పరిశ్రమలో అగ్రిప్రమాదం.. తప్పిన ప్రాణాపాయం

**హైదరాబాద్:** హైడాబాద్ నాచారం పీఎస్ పరిధిలో అగ్నిప్రమాదం జరిగింది. సురానా వైర్స్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుంది. దీంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ఇటీవల పరిశ్రమల్లో జరుగుతున్న అగ్నిప్రమాదాలతో భారీగా ఆస్తినష్టం సంభవిస్తుండడంతో పాటు ప్రాణనష్టం కూడా అధికంగానే ఉంటుంది. యాజమాన్యాలు నిబంధనలు పాటించకపోవడం.. భద్రతాప్రమాణాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ఇందుకు కారణం. పారిశ్రామిక వాడలు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారాయి. ఆయా పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాలతోపాటు బీహార్, గుజరాత్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. ముఖ్యంగా పటాన్‌చెరు, జిన్నారం, ఐడీఏ బొల్లారం, కంది, హత్నూర, సదాశివపేట తదితర మండలాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈ కంపెనీల్లో తరచూ అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు జరుగుతున్నాయి. దీంతో కార్మికుల భద్రత సవాలుగా మారుతోంది.

# హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోసేందుకు నిరాకరణ

**పోల్ ఎక్కి కరెంట్ కట్ చేసిన విద్యుత్ లైన్‌మెన్.. ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ**

**న్యూఢల్లీ:** దిల్లీలోని ఓ ప్రెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయొద్దనే నియమాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విభాగంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చాడు. అతడు హెల్మెట్ ధరించకపోవడంతో ఇంధనం నింపడానికి అక్కడి సిబ్బంది అంగీకరించలేదు. దాంతో అతడు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. హెల్మెట్ లేకపోతే ఎవరికీ ఇంధనం ఇవ్వకూడదని జిల్లా మేజిస్ట్రేట్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెప్పినా పట్టించుకోలేదు. ఆగ్రహంతో ఊగిపోతూ ఫ్యూయల్ పంప్‌నకు కరెంట్ సరఫరా అయ్యే స్తంభంపైకి ఎక్కి.. విద్యుత్ సరఫరాను ఆపేసి వెళ్లిపోయాడు. అతడి చర్యలకు ఆశ్చర్యపోయిన సిబ్బంది విద్యుత్ అధికారులను ఆశ్రయించడంతో దాదాపు 20 నిమిషాల తర్వాత వారు కరెంట్ సరఫరాను



పునరుద్ధరించారు. అనంతరం బంక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైన్‌మెన్ విద్యుత్ స్తంభం ఎక్కి సరఫరాను నిలిపివేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అవడంతో అవి సోషల్ విరీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఫ్యూయల్ పోయొద్దని పెట్రోల్ బంక్ యజమాను లను ఆదేశించింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెూర్డింగ్‌లను ఏర్పాటుచేయాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పెట్రోల్ బంక్‌లలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు.

## న్యూఢల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

**న్యూఢల్లీ,:** వచ్చే నెల 5వ తేదీన ఢల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల కాగా.. 17వ తేదీ వరకు నామినేషన్‌లకు అవకాశం కల్పించారు. ఇక గడువు సమీపిస్తుండటంతో రాజధానిలో నామినేషన్‌లు జోరందుకున్నాయి. ఇప్పటికే కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢల్లీ సీఎం అతిశీ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ న్యూ ఢల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఇవాళ ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి.. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిరచనున్నారు.

# నార్సింగ్‌లో డబుల్ మర్డర్ కేసు

### దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు

**హైదరాబాద్:** నగర శివారులోని నార్సింగిలో జరిగిన డబుల్ మర్డర్ కేసులో ట్విస్ట్ నెలకొంది. మంగళవారం అనంత పద్మనాభ స్వామి దేవాలయం గుట్టపై ఓ మహిళా, యువకుడు దారుణంగా హత్యకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి.. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో వెళ్లి పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో మద్యం సీసాలను పోలీసులు గుర్తించారు. ఈ డబుల్ మర్డర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నార్సింగ్ పోలీసులు కీలక వివరాలు సేకరించినట్లు తెలస్తోంది. మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్‌గా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందుగా గుర్తించారు.నానక్‌రామమ్‌గూడలో అంకిత్.. ఎల్బీనగర్‌లో బిందు నివాసం ఉంటున్న ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బిందుకు ముగ్గురు పిల్లలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 8న బిందును ఎల్బీనగర్ నుంచి తీసుకొచ్చిన అంకిత్.. నానక్‌రామ్‌గూడలోని తన స్నేహితుల రూమ్‌లో ఉంచినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ఆ తర్వాత గచ్చిబౌలిలో అకింత్ అదృశ్యమైనట్టు కేసు నమోదు కాగా, వనస్థలిపురంలో బిందుపై మిస్సింగ్ కేసు నమోద్కెంది. ఈ క్రమంలోనే నిన్న నార్సింగిలో ఇద్దరినీ దుండగులు హత్య చేశారు. ఈ మర్డర్ కేసులో అంకిత్, బిందు కుటుంబసభ్యులను పోలీసుల అనుమానిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

## రాజ్యాంగంపై ప్రమాణం చేసి..ఇలాంటి వ్యాఖ్యలా

### రాహుల్ వ్యాఖ్యల్కె మండిపడ్డ బిజెపి నేతల ఆగ్రహం

**న్యూఢల్లీ:** ప్రతిపక్షం భాజపాతో మాత్రమే కాదు.. దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతున్న రాహుల్ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన విపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిరచారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా, ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. రాహుల్ ప్రసంగంపై భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ ఇక దాపరికం లేదు.. కాంగ్రెస్ చేదు నిజం బయటపడిరదని అన్నారు. దేశానికి తెలిసిన విషయాన్ని చెప్పినందుకు రాహుల్‌ను అభినందిస్తున్నానని వ్యాఖ్యానించారు. 'రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా మండి పడ్డారు.

# 'స్టార్టప్'లతో భారత సమగ్ర సుస్థిరాభివృద్ధి !

**(16 జనవరి "జాతీయ స్టార్టప్ దినోత్సవం" సందర్భంగా)**

అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో 3వ అతి పెద్ద 'స్టార్టప్‌ల హబ్(అంకుర కేంద్రం)'గా యువభారతం అవతరించడం హర్షదాయకం. ఒక సరి కొత్త ఆలోచనతో మొదలు పెట్టే వినూత్న వ్యాపార ప్రారంభ దశను స్టార్టప్ అని పిలుస్తారు. స్టార్టప్ అనే పదానికి అంకురార్పణ, ఉపారంభం, నాంది, శ్రీకారం, సమారంభం అనే అర్థాలు ఉన్నాయి. సాధారణంగా ప్రారంభ దశలో ఉన్న వాణిజ్య సంస్థలను స్టార్టప్‌లు లేదా అంకుర సంస్థలుగా పిలుస్తాం. స్టార్టప్‌లను ప్రారంభించడం అంత సులభమేమీ కాదు. మన వినూత్న ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి కంపెనీ స్థాపన, నిధుల సేకరణ, మౌళిక వనరులు/వసతుల కల్పన, మానవ వనరులు, సరైన శ్రమ అవసరం అవుతాయి. 2023 నాటికే కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన 1,15,000 స్టార్టప్‌లు దేశవ్యాప్తంగా టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్య సంరక్షణ లాంటి రంగాల్లో ప్రారంభం కావడంతో రానున్న రోజుల్లో యువభారత స్టార్టప్‌ల ఎకోసిస్టమ్ మరింత పుంజుకోనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.




**ఆత్మ నిర్భర భారతానికి వెన్నెముక:**

"ఆత్మ నిర్భర భారత్" నిర్మాణానికి వెన్నెముక వలె అన్ని రంగాల్లో స్టార్టప్‌లు ప్రారంభం కావాలని 2022లో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావించి ప్రారంభించిన 'జాతీయ స్టార్టప్ దినోత్సవం' ప్రతి ఏట 16 జనవరి రోజున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. స్టార్టప్‌ల స్థాపనలు పుంజుకున్నపుడు దేశ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ ఉపాధుల కల్పన, అంకుర సంస్థల ప్రగతి, స్వయం సమృద్ధ భారతం, ఆత్మనిర్భర భారత్, 2047 నాటికి వికసిత్ భారత్ కలల సాకారం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చొరవ తీసుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి.

**'స్టార్టప్ ఇండియా స్కీమ్' ప్రారంభం:**

దేశాభివృద్ధిలో స్టార్టప్‌ల అమూల్య పాత్రను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2016లోనే " స్టార్టప్ ఇండియా స్కీమ్"ను తీసుకురావడం జరిగింది. ఈ పథకం ద్వారా స్టార్టప్‌లకు సులభ రిజిస్ట్రేషన్ల వ్యవస్థ, పన్నుల్లో రాయితీలు, ఆర్థిక చేయూత, సులభ వ్యాపార విధానాలు, ఇన్నొవేషన్‌కు ఊతం ఇవ్వడం, పాలసీలను రూపొందించడం, పరిశ్రమలు–అకడమియా అనుసంధానాలు, ఇంక్యుబేషన్ మెంటర్‌షిప్ లాంటి పలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. నేడు భారత్‌లో ఉన్న 1.15 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లతో 100 యూనికాన్స్, వివిధ రంగాలకు విస్తరణలు, మార్గ్ ప్లాట్‌ఫామ్, క్రెడిట్ గ్యారంటీ స్కీమ్, ఫండ్ ఆఫ్ ఫండ్స్ లాంటి ప్రోత్సాహక పథకాలు తీసుకురావడం సంతోషదాయకం.

నేటి జాతీయ స్టార్టప్ దినోత్సవ వేదికగా పరిశోధనలకు ప్రేరణ, గ్రామీణాభివృద్ధి దిశగా స్టార్టప్‌ల స్థాపనలు, అంతర్జాతీయ సహకారం, టెక్నాలజీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అనువైన వాతావరణ కల్పన, డిజిటల్ రంగంలో సానుకూల మార్పులు లాంటి అత్యవసర సౌకర్యాలు సత్వరమే అందుబాటులోకి తేవాలని కోరుకుందాం. యువ భారత్ అంటే స్టార్టప్‌ల పర్యాయపదంగా నిలవాలని ఆశిద్దాం. ప్రతి ఒక్క స్టార్టప్, వినూత్న ఆలోచన ప్రగతికి వేసిన మరో ముందడుగు అని భారత యువత నమ్మాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037